# ఒక స్త్రీ యేసు పాదాలను కడిగింది

## పిల్లలు ఆరాధించడం నేర్చుకొంటారు

పిల్లల వయసులు మరియు అవసరాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.



**ఒకవేళ వీలైతే పిల్లలు ఈ పటాన్ని గీయాలి లేదా రంగులు వేయాలి.**

టీచర్‌గానీ లేదా ఒక పెద్ద అబ్బాయి/అమ్మాయి లూకా 7:36–50 నుండి తన కన్నీళ్ళతో యేసు పాదాలను కడిగిన స్త్రీ కథ చెప్పాలి లేదా చదివి వినిపించాలి. మనం కూడా మనకున్న అతిమేలైన దానిని యేసుకు ఇవ్వాలనీ మన హృదయాంతరాళాల నుండి ఆయనను స్తుతించాలని అది వివరిస్తుందని చెప్పాలి.

ఈ **ప్రశ్నలడగండి** *(ప్రతి ప్రశ్నకు జవాబు సూచించబడింది)*

- యేసును చూడడానికి ఎటువంటి స్త్రీ వచ్చింది? *(లూకా 7:37వ వచనం)*
- ఆ స్త్రీ యేసుపట్ల తన ప్రేమను ఎలా వ్యక్తపర్చింది? *(లూకా 7:38వ వచనం)*
- ఆ స్త్రీపట్ల యేసు ఎలా ప్రవర్తించాలని పరిసయ్యులు కోరారు? *(లూకా 7:39వ వచనం ఆమెను విమర్శించి వెంటనే పంపేయాలన్నారు)*
- యేసును ఎవరు ఎక్కువగా ప్రేమించారు? ఆ స్త్రీయా లేక పరిసయ్యులా? *(లూకా 7:40–43 వచనాలు)*
- ఆ స్త్రీ కొరకు యేసు ఏం చేశాడు? *(లూకా 7:48వ వచనం)*

లూకా 7వ అధ్యాయంలో ఆరాధన చేస్తున్న స్త్రీ కథను నాటికగా ప్రదర్శించండి. పిల్లలు ఈ నాటికను ప్రదర్శించడానికి ఆరాధనను నడిపించే ముఖ్యనాయకుని సంప్రదించి ఏర్పాట్లు చేయండి. పిల్లలు నాటికను తయారు చేస్తున్నప్పుడు మీ సమయాన్ని వారితో గడపండి. ఆ కథలోని అన్ని విషయాలు ప్రదర్శించనవసరంలేదు. ఒకవేళ కథలోని అన్ని పాత్రలు ధరించడానికి సరిపోయేంత మంది లేకపోతే కథకుడు ఆ పాత్ర పేరు చెప్పి, ఆ పాత్ర చెప్పవల్సిన సంభాషణ చదవాలి.

- **పెద్ద పిల్లలు** లేదా పెద్దవారు **యేసు ప్రభువు** మరియు **కథకుని** పాత్రలు ధరించాలి.
- **చిన్న పిల్లలు సీమోను, పరిసయ్యులు మరియు** స్త్రీ పాత్రలు ధరించాలి.

**కథకుడు :** లూకా 7:36–39 నుండి కథలోని మొదటి భాగం చెప్పి ఆ తర్వాత "సీమోను ఏమంటున్నాడో వినండి" అనాలి.

**సీమోను :** యేసు ప్రభువా మాతో పాటు భోజనం చేయడానికి మాఇంటికి వచ్చినందుకు వందనాలు. రా, వచ్చి కూర్చో!
(యేసు, సీమోను మరియు పరిసయ్యులు కూర్చుంటారు.)

**పరిసయ్యులు:** "చూడండి. యేసు ఏమంత ప్రాముఖ్యమైన వ్యక్తి కాదనుకుంటా"
"సీమోను ఆయనను ముద్దుపెట్టి ఆహ్వానించలేదు."
అతడు యేసు పాదాలు కూడా కడగలేదు"
"అతని మీద అత్తరు చల్లలేదు"

**స్త్రీ:** యేసు ఎదుట ఏడుస్తూ మోకాళ్ళుని ఆయన పాదాల మీద అత్తరు పోసి తన తల వెంట్రుకలతో తుడిచినట్టుగా నటించాలి"

**పరిసయ్యులు:** ఆ అత్తరు వాసన ఎంత బాగుందో చూడండి.
అది చాలా ఖరీదైన అత్తరు.
కాని ఎలా వ్యర్థం చేస్తుందో చూడండి.

**సీమోను:** యేసయ్యా! నామాట విను. ఆ స్త్రీ చాలా చెడ్డ జీవితం జీవించింది. ఆమెను ముద్దు పెట్టుకోనివ్వవద్దు. పంపించేయి!

**కథకుడు:** లూకా7:40–47 నుండి కథలోని రెండవ భాగం చెప్పాలి. తర్వాత "యేసు ఏమంటున్నానడో వినండి" అనాలి.

**యేసు:** "సీమోనూ ఇద్దరు వ్యక్తులు అప్పు చేశారు. ఒకతను చిన్న మొత్తం అప్పుపడ్డాడు గానీ రెండవ వాడు పెద్ద మొత్తం అప్పుపడ్డాడు. వారు బాకీ తీర్చలేని స్థితిలో ఉండడం వల్ల వారికి అప్పు ఇచ్చిన వ్యక్తి మొత్తం రద్దు చేశాడు. అతన్ని ఆఇద్దరు వ్యక్తులలో ఎవరు ఎక్కువగా ప్రేమిస్తారని నీవనుకొంటున్నావు?"

**సీమోను:** ఎవరైతే పెద్ద మొత్తం బాకీ పడ్డాడో అతనే?

**యేసు:** అవును నీవు చెప్పేది నిజమే! నేను నీ ఇంటికి వస్తే నీవు నాపట్ల పెద్ద ప్రేమ చూపించలేదు. కానీ ఈ స్త్రీ ఎంతో ప్రేమ చూపించింది"

**కథకుడు:** లూకా 7:48–50 నుండి కథలోని మూడవ భాగం చెప్పాలి తర్వాత " యేసు ఏమంటున్నాడో వినండి" అని అనాలి.

**యేసు:** "అమ్మా, నీ పాపాలు క్షమించాను"

**పరిసయ్యులు:** (కోపంగా) ఇతడు పాపాలను ఎలా క్షమించగలడు

**యేసు:** అమ్మా, నీ విశ్వాసం నిన్ను రక్షించింది. సమాధానంగా వెళ్ళు.

**కథకుడు:** నాటిక ప్రదర్శనలో సహాయ పడినవారందరికి కృతజ్ఞతలు చెల్లించాలి.

ఒకవేళ పిల్లలు ఈ నాటికను పెద్దలముందు ప్రదర్శించినట్టయితే, పైన ఇవ్వబడిన ప్రశ్నలు కూడా వారు పెద్దలనడగవచ్చు.



పిల్లలు అత్తరు సీసా పటం గీయాలి. పెద్దపిల్లలు చిన్న పిల్లలకు సహాయం చేయాలి. వారు తమ పటాలను ఆరాధన సమయంలో పెద్దలకు చూపించి, మనకున్న అత్యుత్తమమైన దానితో యేసును మనం ఎలా సేవించవచ్చునో అని వివరిస్తుందని చెప్పాలి. మనం హృదయ పూర్వకంగా ఆయనను సేవిస్తాం.

**పిల్లలనడగండి:** మనకు యేసు పట్ల గల ప్రేమను ఏవిధంగా చూపించగలం?(పిల్లలను జవాబులు చెప్పనివ్వండి. ఉదాహరణలు చెప్పేలా చూడండి.)

**కంఠత వాక్యం:** రోమా 12:1.

**కవిత:** ముగ్గురు పిల్లలు ఒక్కొక్కరు రెండు వచనాల చొప్పున కీర్తన150:1–6 వచనాలు కంఠత చెప్పాలి.

తమకు యేసు పట్ల గల ప్రేమను వివరిస్తూ పెద్దపిల్లలు ఒక చిన్న కవితనో లేక పాటనో వ్రాయాలి. తమ వీలునుబట్టి వారు వారంలో ఎప్పుడైనా ఆ పని చేయవచ్చు.

దేవున్ని స్తుతిస్తూ పాటలు పాడండి.

**ప్రార్థన:** "ప్రియమైన దేవా, మా హృదయాలలో నీపట్ల గొప్ప ప్రేమనుంచావు. నీ పట్ల మాకు గల ప్రేమను మేము ఎన్నో రకాలుగా చూపించాలనుకొంటున్నాం. మేం నిన్ను ఆరాధిస్తున్నాం. నిన్ను సేవించాలని ఆశిస్తున్నాం. మమ్మల్ని క్షమించినందుకు వందనాలు మమ్మల్ని నీ బిడ్డలుగా చేసుకున్నందుకు వందనాలు."

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net